పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మర్పల్లి, ఏప్రిల్ 6 : మండల పరిధిలోని పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 29 యేండ్ల తరువాత కలిసినందుకు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి బాగోగులు వారి చేస్తున్న పనులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు విశ్వనాథం, సర్దార్‌మీయా, లాలయ్య, ప్రభాకర్, స్నేహలత, సురేశ్‌లను పూర్వ విద్యార్థులు శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజు, సునీల్, విశ్వనాథం, మధుస్వామి, ప్రేమ్‌కుమార్, నర్సింహులు, ప్రభు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ మందిర వార్షికోత్సవం



బొంరాస్‌పేట్, ఏప్రిల్ 6 : గిరిజనుల అరాధ్యదైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర ఐదో వార్షికోత్సవం మండల పరిధిలోని గట్టెగానితండాలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. సకల గుణాభిరాముడు పితృవాక్య పరిపాలకుడైన శ్రీరాముడు, సేవా లాల్ మహారాజ్ ఆశీస్సులు ప్రజలపై ఉండాలని వారు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో నర్సింహనాయక్, పూజారి మోహన్, మహరాజ్, శంకర్, సేవ్యానాయక్ పాల్గొన్నారు.

బీటీ రణదీవే ఆశయాలకోసం పాటుపడాలి

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 6 : సీపీఎం నేత, కార్మిక నాయకుడు బీటీ రణదీవే వర్ధంతిని ఆదివారం దుద్యాల్ మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. రణదీవే ముంబాయిలోని దాదర్లో 1904, డిసెంబర్ 19న జన్మించారని 1990, ఏప్రిల్ 6న మృతి చెందాడని తెలిపారు. కార్మికులు, కష్టజీవుల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న అయన అనేక పరిశోధనలు చేశారన్నారు. క్రాంతి అనే పత్రికను నడిపి ప్రజలను చైతన్యపరిచారని శ్రమజీవుల కోసం జైలు జీవితంను కూడా గడిపారని, అయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అప్సర్, నర్సింహులు, రాజు, పూజ, మమతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాంబండ ఆలయానికి ఏసీ వితరణ

కులకచర్ల, ఏప్రిల్ 6 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ గర్భగుడిలో ఏర్పాటు చేసేందుకు గ్రామానికి చెందిన మావురాళ్ల రమేశ్ ఏసీని బహుకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఏసీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేశ్ దంపతులను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఈవో బాల నర్సయ్య, పూజారి పాండుశర్మ, కమిటీ సభ్యుడు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో ఐఫోన్ చోరీ

వెంగళరావునగర్, ఏప్రిల్ 6 దేవాలయంలో భక్తురాలి బ్యాగ్‌లోని ఐ ఫోన్ చోరీకి గురైన సంఘటన ఎస్.ఆర్.నగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని బల్కంపేట్ లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మణికొండ అల్కాపూర్ కు చెందిన భక్తురాలు జి. అనిత (44) శనివారం ఉదయం 11 గంటలకు తన కుమార్తె తో కలిసి బల్కంపేట్ ఎల్లమ్మ పోచమ్మ దేవాల యానికి వెళ్లింది. కాళ్లు కడుక్కుని ఆలయంలోకి ప్రవేశించిన తర్వాత బ్యాగ్ తెరిచి చూడగా అందులోని ఐఫోన్ 15 ప్రో సెల్ ఫోన్ కనిపించలేదు. సెల్ ఫోన్ చోరీకి గురైందని గ్రహించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్.ఆర్.నగర్ పోలీసులు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు.

పరిగిలోని బహార్‌పేట్ హనుమాన్ మందిర్ ఆవరణలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

తాండూరు: శ్రీ సీతారాముల కల్యాణంలో నమస్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

వికారాబాద్: మల్లికార్జునస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్

ఘనంగా శ్రీరామనవమి

తాండూరు: జుంటుపల్లిలో శ్రీ సీతారాముల కల్యాణం

- వైభవంగా సీతారాముల కల్యాణం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ చీఫ్‌విప్

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆదివారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఊరూరా వేడుకలు నిర్వహించారు. పరిగి పట్టణంలోని బహార్‌పేట్ హనుమాన్ మందిర్, దాసాంజనేయ స్వామి ఆలయ ఆవరణల్లో శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి శ్రీ సీతారాముల వారి కల్యాణ వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, నాయకులు సురేందర్, కొప్పుల రఘుమోహన్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చౌడాపూర్ మండల కేంద్రంలో పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించిన సీతారాముల కల్యాణమహోత్సవంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అదే విధంగా దోమ మండల కేంద్రంలో జరిగిన కల్యాణంలో మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

తాండూరు నియోజకవర్గం యాలాల మండలం జుంటుపల్లితో పాటు తాండూరు పట్టణంలోని ఆదర్శతులసీనగర్ వినాయక దేవాలయం, ఇంద్రానగర్ రాంమందిర్, శ్రీభావిగి భదేశ్వర ఆలయంలోని హనుమాన్ మందిర్, పాత తాండూరు వేంకటేశ్వర దేవాయలం, అయ్యప్ప దేవాలయం, రాఘవేంద్ర స్వామి దేవాలయం, మారికాంబకాలనీ, మిత్రానగర్‌లో జానకీరాముల వివాహం కన్నుల పండువగా జరిగింది. లగ్గంకన్న ముందు శ్రీ సీతారాముల విగ్రహాలను భాజాభజంత్రీలతో వైభవంగా ఊరేగించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు కల్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూరు మండలం, బెల్కటూర్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదన్‌మోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, నియోజకర్గ మహిళా కన్వీనర్ శకుంతల దేశ్‌పాండే, పలువురు నాయకులు ఉన్నారు.

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లోని పలు దేవాలయాల్లో కన్నుల పండుగలా సీతారాముల కల్యాణ మహోత్సవం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. సీతా, రాముల విగ్రహాలను ఎదుర్కోలుతో పాటు కల్యాణ మహోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డితో పాటు మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని దర్శించుకొన్నారు. బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని భక్త సమాజం దగ్గర సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు.

వికారాబాద్ శ్రీ రామ మందిరం, శ్రీ అనంతపదద్మనాభస్వామి దేవాలయం, శివారెడ్డిపేట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, పీరంపల్లిలోని ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జరిగిన కల్యాణంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రామ మందిరంలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి ఆలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ దంప తులు స్వామివారికి కల్యాణం నిర్వహించారు.

- న్యూస్ నెట్‌వర్క్, వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 6

పరిగిలోని బహార్‌పేట్‌లో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



వికారాబాద్: మద్గుల్ చిట్టంపల్లిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్‌ముదిరాజ్

బొంరాస్‌పేట: కల్యాణానికి హాజరైన ప్రజలు

చైన్ స్నాచింగ్..

కులకచర్ల, ఏప్రిల్ 6 : కులకచర్ల మండలం ఇప్పాయిపల్లిలో చైన్ స్నాచింగ్ వ్యవహారం మహిళ ప్రాణాలకే ముప్పు తెచ్చింది. గ్రామానికి చెందిన ఎముకంటి నర్సమ్మ (62) ఇంటి బయట ఉండగా గమనించిన గుర్తు తెలియని దొంగలు నర్సమ్మను ఇంట్లోకి తీసుకెళ్లి పుస్తెలతాడు లాక్కొని వెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. నర్సమ్మ భర్త బాలయ్య శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల దగ్గర ఉండగా ఇంటి దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. మెడలోంచి రెండున్నర తులాల గొలుసును అపహరించినట్లు తెలిపారు. చైన్ లాగ డంతో మెడకు తీవ్ర గాయం కావడంతో కుటుంబసభ్యులు 108లో పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

మతిస్థిమితం లేని వ్యక్తి
బావిలో పడి మృతి

కులకచర్ల, ఏప్రిల్ 6 : మతిస్థిమితం లేని వ్యక్తి బావిలో పడి మృతి చెందిన ఘటన కులకచర్ల మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కులకచర్ల గ్రామానికి చెందిన శివ్వని లక్ష్మయ్య (60) కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడని ఈ నెల 3వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబసభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. ఆదివారం ఉదయం కులకచర్ల గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న పాడుబడిన బావిలో పడిఉన్న మృత దేహాన్ని మేకలు మేపుతున్న కొంతమంది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారని, పరిశీలించగా కులకచర్ల గ్రామానికి చెందిన శివ్వని లక్ష్మయ్యగా గుర్తించినట్లు తెలిపారు.

కరెంట్‌షాక్‌తో
బాలుడి మృతి

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 6: బొంరాస్‌పేట్ మండలం ఎన్కెపల్లి గ్రామంలో కరెంట్‌షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ రావూఫ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుర్వ మణి తేజ (9) ఆదివారం ఉదయం ఏడు గంట ల సమయంలో గ్రామంలో పాఠశాల దగ్గర ఉన్న నీటి తొట్టిలో కాడెద్దులకు నీళ్లు తాపేందుకు తన నానమ్మ గౌరమ్మ తో కలిసి వెళ్లాడు. ప్రమాదవశాత్తు అక్కడ ఒక చెట్టు విరిగి విద్యుత్‌వైర్లపై పడడంతో ఆవైర్లు బాలుడిపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుర్వ గౌరమ్మకు తీవ్రగాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో ఆమెను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సంపులో పడి ఇంటర్ విద్యార్థి దుర్మరణం

బంట్వారం, ఏప్రిల్ 6: ఊరి చివర ఉన్న మామిడి తోట వద్ద ఉన్న నీటి సంపులో పడి ఓ ఇంటర్ విద్యార్థి మృతి చెందిన ఘటన బంట్వారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల కేంద్రానికి చెందిన వాజీద్ అహ్మద్ కుమారుడు మహ్మద్ రెహనా అహ్మద్ (18) కోహీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువు తున్నాడు. అయితే గత వారం రంజాన్ పండగ నేపథ్యంలో తన అమ్మమ్మగారి ఊరైన బొపునారం గ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఇంటి నుంచి బయలు దేరి వెళ్లాడు. బొపునారం గ్రామ శివారులో ఉన్న సైయద్ హాజిఅలికీ చెందిన మామిడి తోటలో నీటి నిలువ కొరకు సంపును నిర్మించారు. ఇందులో పడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ విష యాన్ని మృతుడి మేనమామ ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ధారూరు, ఏప్రిల్ 6: అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా బి.వెంకటేశం, ఉపాధ్యక్షులుగా జి. మల్లికార్జున్, రాజు, ప్రధాన కార్యదర్శిగా రాంచంద్రయ్య, కోశాధికారిగా బి, వెంకట్, జయింట్ కార్యదర్శిగా బి.యాదయ్య, క్రీడల కార్యదర్శిగా టి.శివకుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా టి.మహేష్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సైబరాబాద్‌లో
డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ఒకే రోజు 284 మంది మందుబాబులు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఒకే రోజు 284 మంది మందుబాబులను టాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వీరంతా మద్యం మత్తులో వాహనా లు నడుపుతూ బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో దొరికిపోయారు. పట్టు బడిన వారిలో 248 మంది ద్విచక్రవాహనదారులు ఉండగా, 9 మంది త్రిచక్రవాహనదారులు, 27మంది నాలుగు చక్రాల వాహ నదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్లడ్ అల్కహాల్ కాన్సంట్రేషన్(బీఏసీ) రేంజ్ 200ఎంజి/100 ఎం ఎల్ నుంచి 500ఎంజి మధ్య 21మంది ఉన్నారని, బీఏసీ రేంజ్ 500ఎంజిల కంటే ఎక్కువగా ఉన్నవారు 12మంది ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు పట్టుబడిన వాహనదారు లందరినీ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డుప్రమాదాలకు కారణమై ఇతరుల ప్రాణాలు తీస్తే వారిపై భారతీయ న్యాయ సన్‌హిత 2023 చట్టం, 105సెక్షన్ కింద గరిష్టంగా 10 ఏళ్ళ వరకు జైలు శిక్ష, జరిమాన విధించడం జరుగుతుందని పోలీసు లు హెచ్చరిస్తున్నారు.

పొలం దగ్గర నిద్రిస్తున్న
వ్యక్తి దారుణ హత్య

దోమ, ఏప్రిల్ 6: వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంనాచారం గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మంనాచారం గ్రామానికి చెందిన బోయిని మొగులయ్య (58)తన పొలం దగ్గర నిద్రిస్తున్న సమయంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి దారుణ హత్య చేశారు. ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం పొలం దగ్గరకు వెళ్లి చూడగా తను పడుకున్న మంచంపై మృతిచెంది ఉన్నాడు. మొగులయ్య భార్య పద్మ రోదిస్తూ కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సమాచారం అందించగా వారు దోమ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి భార్య పద్మమ్మ అల్లుడిపై అనుమానం వ్యక్తంచేస్తున్నటు పోలీసులకు తెలుపడంతో పోలీసులు అదే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, దోమ ఇన్‌చార్జి ఎస్సై నాగేందర్‌లు ఉన్నారు. మృతుడి భార్య పద్మమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బావను చంపిన బామ్మర్ది

మెహిదీపట్నం, ఏప్రిల్ 6 దొంగిలించిన బైక్‌ను అమ్మి తనకు షేర్‌ఇవ్వాలంటూ బామ్మర్దిపై ఒత్తిడి తేవడంతో క్షణికావేశంలో బావను బామ్మర్ది చంపేసిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ ప్రాంతంలో నివసించే ముఖిత్, సమీ ర్‌లు బావాబామ్మర్దులు.. ముఖిత్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించాడు. దానిని అమ్మి తనకు డబ్బులు ఇవ్వాలని బామ్మర్ది సమీర్ కు చెప్పాడు. ఈ డబ్బులు విషయంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఆవేశంలో సమీర్ తన బావ ముఖిత్ పై బ్లేడ్ తో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఆల్ సబ హోటల్ ఎదురుగా హత్య జరగడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోల్కొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీషీటర్లపై బహిష్కరణ హస్తం..!

రీపెటెడ్ నేరస్తులకు పోలీసుల హెచ్చరికలు

శివారులలో రౌడీషీటర్ల ఆగడాలపై నిఘా

రాచకొండలో ఇద్దరు రౌడీల నగర బహిష్కరణ

సిటీబ్యూరో, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): నేరాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే రౌడీషీటర్లపై రాచకొండ పోలీసులు బహిష్కరణ వేటు వేస్తున్నారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ మైండ్‌సెట్ మార్చు కోవాలంటూ సూచనలు చేస్తూ వస్తున్నారు. అందులో కొందరు తమ ప్రవర్తనను మార్చుకుంటూ నేరాలకు దూరంగా ఉంటుండగా మరికొందరు మాత్రం నేరాలే తమ వృత్తిగా రెచ్చిపోతున్నారు. అలాంటి వారిని గుర్తించి నగర బహిష్కరణ చేస్తున్నారు. సాధారణంగా శివారులలో రౌడీషీటర్లు తక్కువగా ఉంటారు, రౌడీషీట్లు నమోదైన వారు చాల మంది అణిగిమనిగి ఉంటారు. రౌడీషీట్ నమోదైతే పోలీసుల నిఘా నిరంతరం తమపై ఉంటుందని, తమ ప్రాంతంలో ఏ గొడవ జరిగినా, పండుగలు, ముఖ్య సమావేశాలు ఇలా ఏదీ ఉన్నా ముందుగా తమనే ఠాణాకు పోలీసు లకు పిలుస్తారని చెబుతుంటారు. ఈ క్రమంలోనే నేరాలకు దూరంగా ఉంటూ తమపై పడ్డ రౌడీషీట్లను మంచి ప్రవర్తన తో తొలగించుకునేందుకు చాల మంది తమ వంతు కృషి చేస్తుంటారు. ఓల్డ్‌సిటీ వాతావారణంతో సంబంధాలున్న పహాడీషీర్, బాలాపూర్, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలలో కొందరు రౌడీషీటర్లు భయం లేకుండా ప్రజలను ఆం దోళనకు గురిచేస్తుంటారు. ఇలాంటి వారిపై పోలీసులు నిఘా పెట్టి వారి ఆగడాలను ఆటకట్టిస్తున్నారు. ఎక్కువగా కేసులు నమోదైన రౌడీషీటర్ల చిట్టాను తీస్తున్నారు. పలుమార్లుజైలుకు వెళ్లి వచ్చినా వారి ప్రవర్తనలో మార్పు కన్పించకపోవడంతో అలాంటి వారిని నగరానికి దూరంగా ఉంచాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు నిర్ణయం తీసుకు న్నారు. అలాంటి వారిపై సెక్షన్ 261 సిటీ పోలీస్ యాక్ట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇటీవల ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఇలాంటి చర్యలు తీసుకుంటూ రౌడీలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రవర్తన మార్చుకోని రౌషీటర్లపై నిరంతరం నిఘా పెడుతూ వారిని కట్టడి చేస్తున్నారు. నేరాలు చేసే వారికి రాచకొండ పరిధిలో తావు లేకుండా చేసేందుకు అన్ని విభాగల పోలీసులు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు ఏమి చేస్తున్నారు, వారి రోజు వారి కార్యకలాపాలు ఎలా ఉన్నాయనే విషయాన్ని ఎప్పిటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఇటీవల ఇద్దరు రౌడీషీటర్లను రాచకొండ సీపీ సుధీర్‌బాబు నగర బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో రాజేష్ అలియాస్ మెంట్ రాజేష్‌పై 19 కేసులు ఉన్నాయి. ఇందులో 4 హత్య కే సులు కూడా ఉన్నాయి, అలాగే సురేందర్ అలియాస్ సూరి అలియాస్ మెహిన్‌పై 21 కేసులు ఉన్నాయి, ఇతనిపై కూడా పలు హత్య కేసులు నమోదయ్యాయి. బెదిరింపులు, హత్యలు, హత్యయత్నాలు, దాడులకు సంబంధించిన పలు కేసులలో ఈ రౌడీషీట ర్లు పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చారు. జైలుకు వెళ్లి వచ్చిన తరువాత మరో నేరం చేయకుండా ఉంటూ తమ నేర ప్రవర్తిని మార్చుకునేందుకు చాలా మంది నేరస్తులు ప్ర యత్నిస్తుంటారు. కాని అందుకు భిన్నంగా ఈ ఇద్దరు రౌడీషీటర్లు నేరాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినా తమ ప్రవర్తనను మార్చు కోకుండా, ప్రజలను భయాందోళనకు గురిచేయడంతో ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962